క్లుప్తంగా

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి


క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. మండలంలోని రాచర్ల గొల్లపల్లికి చెందిన విద్యార్థులు ఇటీవల రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికకాగా బుధవారం కలెక్టర్ అభినందించారు. క్రీడలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు చెట్కూరి దినేష్‌గౌడ్, అజ్మీరా విశ్వనాథ్, మారవేణి రంజిత్‌కుమార్, క్రీడాకారులు ఉన్నారు.

లింగాకర్షక బుట్టలు పంపిణీ



తంగళ్లపల్లి: మండలంలోని రాళ్లపేటలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ సతీశ్, సంపత్ కుమార్, యశస్విని మాట్లాడారు. వరిలో కాండం తొలిచే పురుగు ఆశించకుండా లింగాకర్షక బుట్టలు వాడితే నివారించవచ్చన్నారు. క్షేత్ర స్థాయిలో పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరశురాములు, రైతులు నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు ధ్రువపత్రాలు ఉండాలి


వాహనాలు తనిఖీ చేస్తున్న అధికారులు

ఎల్లారెడ్డిపేట: వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే వాహనాలు సీజ్ చేస్తామని జిల్లా వాహన తనిఖీ అధికారి వంశీధర్ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం వాహనాలు తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాటిని సీజ్ చేశారు. వాహనదారులు ధ్రువపత్రాలు లేకుండా రోడ్లపైకి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో సహాయ మోటారు తనిఖీ అధికారి గ్రే గర్గాన్, ట్రోనాల్డ్, దండుగుల మనోజ్‌కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం



వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట పీహెచ్‌సీలో బుధవారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కంటి వైద్య నిపుణురాలు రత్నమాల 50 మందికి కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అక్టోబర్ 2 వరకు అన్ని సబ్ సెంటర్లలో వైద్యశిబిరం నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

నియామక పత్రం అందజేత

ఎల్లారెడ్డిపేట: మండల యాదవ హక్కుల పోరాట సమితి యూత్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మానుక నాగరాజు యాదవ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. తన నియామకానికి కృషిచేసిన దేవేందర్ యాదవ్‌కు నాగరాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ యాదవ సంఘం నాయకులు నెత్తెట్ల సురేశ్, శేఖర్, దేవేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిండుకుండలా గిద్దె చెరువు

ఎల్లారెడ్డిపేట: కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్దె చెరువులో వరదనీరు చేరి నిండుకుండలా మారింది. ఇంకా 3 లేక 4 ఫీట్ల వరకు నీరు చేరితే మత్తడి దూకే అవకాశం ఉంది. చెరువు నిండుకుండలా మారడంతో స్థానికులు, ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిద్దె చెరువులోకి నీరు చేరడంతో బావుల్లో, బోర్లలో నీరు పుష్కలంగా ఉంది.




ముస్తాబాద్‌లో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


బోయినపల్లి: జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో జయశీల, తదితరులు


తంగళ్లపల్లిలో జెండా వందనం చేస్తున్న ఆర్డీవో వెంకటేశ్వర్లు

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ప్రజాపాలనా దినోత్సవాన్ని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయాలు, సింగిల్‌విండో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లంతకుంట: మండల పరిషత్‌లో వేడుకల్లో పాల్గొన్న అధికారులు


వేములవాడ రూరల్ : జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో


వీర్నపల్లి: తహసీల్దార్ కార్యాయలంలో..


కోనరావుపేటలో కాంగ్రెస్ నాయకులు


ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ సుజాత

బతుకమ్మ షూటింగ్ పోస్టర్ల ఆవిష్కరణ

ఎల్లారెడ్డిపేట: సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఈనెల 20న ఎల్లారెడ్డిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో భువన్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ పాట చిత్రీకరణ ఉంటుందని తహసీల్దార్ సుజాత అన్నారు. పాట షూటింగ్‌కు సంబంధించిన పోస్టర్లను బుధవారం మండల పరిషత్‌లో అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, ప్రధానోపాధ్యాయులు మనోహర్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఏపీఎం నర్సయ్య, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

తెలంగాణ విమోచన దినోత్సవం

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


వేములవాడఅర్బన్: జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న బీజేపీ నాయకులు


ముస్తాబాద్‌లో ..

నూతన కార్యవర్గం



తంగళ్లపల్లి: రాష పెన్షన్ అసోసియేషన్ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడమల హనుమంత రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్, కోశాధికారిగా భూపతి, ఉపాధ్యక్షుడిగా రాపెల్లి ఆనందం, బాపురెడ్డి, శాంతమ్మ, కార్యదర్శులుగా సూర్య ప్రకాశ్, బాలయ్య, జిల్లా కౌన్సిలర్లుగా భూమయ్య, పరిషయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు బలరాం, ప్రధాన కార్యదర్శి సుధాకర్, పెన్షనర్లు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండల టీయూడబ్ల్యూజే 143 మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పైడిరాజు, ఉపాధ్యక్షుడిగా చేరాల రాజు, ప్రధాన కార్యదర్శిగా జంగిటి శ్రీని వాస్, కోశాధికారిగా కోలాపురం మహేశ్, ప్రచార కార్యదర్శిగా తిరుపతి, సహాయ కార్యదర్శిగా సా యి రెడ్డి, ముఖ్య సలహాదారులుగా దేవేందర్, శ్రీ నివాస్, కమలాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

ఇల్లంతకుంట: వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మండల ప్రత్యేకాధికారి డీసీవో రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పల్లె దవాఖానను ఆయన ఎంపీడీవోతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఎంపీడీవో శశికళ, డాక్టర్ జీవనజ్యోతి, వైద్య సిబ్బంది ఉన్నారు.

భవనం పనులు పరిశీలన

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని మానేరు వంతెన సమీపంలో అద్దె భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయం త్వరలో సొంత భవనంలోకి మారనుంది. బుధవారం ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని ఐకేపీ మహిళా భవనాన్ని తహసీల్దార్ జయంత్ కుమార్ పరిశీలించారు. దసరాకు ముందే నూతన భవనంలోకి వెళ్లేలా పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను తహసీల్దార్ ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌తోపాటు ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ, తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

• భూమిపూజ

సిరిసిల్లటౌన్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోనీ దుర్గామాత మంటపాల వద్ద భూమిపూజోత్సవాలు నిర్వహించారు. బుధవారం మార్కెట్ ఏరియాలో శ్రీ తుల్జా భవాని సేవా సమితి వారి ఆధ్వర్యంలో భూమిపూజా చేశారు. శ్రీ తుల్జా భవాని సేవాసమితి గౌరవాధ్యక్షుడు గుండ్లపెల్లి పూర్ణచందర్ మాట్లాడుతూ ఏటా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తుల్జా భవానీ సేవా సమితి అధ్యక్షుడు వలస చంద్రశేఖర్, ఆడెపు మురళి, కొడం అమర్నాథ్, సభ్యులు సాప పురుషోత్తం, అన్నదాస్ సాయిలు, వలస లక్ష్మీనారాయణ, గజభీంకార్ నారాయణ, అన్నదాస్ బలరాం, అంకం సాయికుమార్, శ్రీరాముల రవీందర్, బత్తుల శంకర్, వాసాల లక్ష్మీనారాయణ, సాప సతీశ్, గాజుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

• ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

ముస్తాబాద్: మండలకేంద్రంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డులు అందుకున్న వొరగంటి పద్మకళ, వొరగంటి శ్వేతను సత్కరించారు. ఉపాధ్యాయులు పొనగంటి స్వాతి, శివకుమార్‌ను సన్మానించారు. సంఘం బాధ్యులు తిరుపతి, రాజు, విశ్వనాథం, నందం తదితరులున్నారు.

• విద్యార్థులకు అవగాహన

తంగళ్లపల్లి: మండలంలోని లక్ష్మీపూర్‌లో తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంపు బుధవారంతో ఆరో రోజు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థులకు జీవన నైపుణ్యం, నైతిక విలువలు, యోగా, ఆరోగ్యకరమైన జీవనశైలి వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాలల భద్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి వాటిపై వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాణిశ్రీ, అధ్యాపకులు ఉదయరాణి, సంధ్యారాణి, లావణ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

• ఆకట్టుకున్న ప్రదర్శన

వేములవాడఅర్బన్: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులు తయారు చేసిన ప్రదర్శనలు ఆ కట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ లావణ్య, వైస్ ప్రి న్సి పాల్ సుమలత, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

• శ్రీనివాస్‌కు అభినందన

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన ఎనగందుల శ్రీనివాస్ ఇటీవల పీహెచ్‌డీలో డాక్టర్ పట్టా సాధించగా, బుధవారం ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ సలహాదారు దరువు ఎల్లన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుర్గం భాస్కర్, ఎస్సీ, స్టీ కమిషన్ సభ్యులు పాల్గొన్నారు.

• ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీర్నపల్లి: మండలంలోని లాల్‌సింగ్ తండాలో ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. తండాలో మోహన్‌కు చెందిన ట్రాక్టర్‌కు ఒక ట్రిప్పు మాత్రమే ఇసుకకు పర్మిషన్ ఉండగా అదనపు ట్రిప్పుతో వెళ్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేముల లక్ష్మణ్ పేర్కొన్నారు.

ఉపాధిహామీ కూలీల హక్కుల కోసం పోరాటం


మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు గుంటి వేణు

ముస్తాబాద్: ఉపాధిహామీ కూలీల హక్కుల కోసం సీపీఐ పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు గుంటి వేణు అన్నారు. మండలంలోని మద్దికుంటలో ఉపాధిహామీ కూలీలతో బుధవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలో గత నాలుగు నెలలుగా ఉపాధిహామీ కూలీలకు వేతనాలు రాలేదన్నారు. ఓ వైపు కూలీలకు పని ప్రదేశంలో సరైన వసతులు లేకుండా పనిచేస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం వేతనాలు విడుదల చేసి కూలీలను ఆదుకోవాలన్నారు. శ్రీనివాస్, రాజేందర్, కమలాకర్, బాలయ్య, బాలమల్లు, తదితరులు పాల్గొన్నారు.

జీపీలకు నిధులు మంజూరు చేయండి


ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

బోయినపల్లి: మండలంలోని గ్రామాల్లో పరిశుభ్రత కరువైందని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ ఎంపీడీవో భీమ జయశీలకు బుధవారం వినతిపత్రం అందజేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువు కట్టల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. రోడ్ల మరమ్మతులకు గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కలెక్టర్ గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేసేలా చూడాలని కోరారు. ఎంపీడీవో గ్రామాలను సందర్శించాలని కోరారు. రామంచ అశోక్ తదితరులున్నారు.


విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

ఎల్లారెడ్డిపేట: స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ) రాష్ట్ర కౌన్సిలర్లుగా జిల్లాకు చెందిన బాద గోపి, చాట్ల మల్లేశం ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు రేవోజు సదానందం మంగళవారం తెలిపారు. జిల్లా నుంచి రాష్ట్రానికి బాధ్యత వహిస్తున్న వీరిద్దరు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన ఇద్దరికి అభినందనలు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

సిరిసిల్ల క్రైం: పట్టణంలోని గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ వద్ద బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని, మృతుడి వయస్సు దాదాపు 50 నుంచి 55 ఏళ్ల మధ్య ఉంటుందని తెలిపారు. సిరిసిల్ల ఏరియా ఆస్పత్రిలోని మార్చురీకి మృతదేహం తరలించి నట్లు పేర్కొన్నారు. వివరాలు తెలిస్తే 87126 56366, 9494714704 నంబర్లలో సంప్రదించాలన్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి


లాస్య (ఫైల్)

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటకు చెందిన దేవుని రమేశ్, మణెమ్మ దంపతుల కూతురు దేవుని లాస్య (13) ఆవునూర్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. గత మంగళవారం అనారోగ్యానికి లాస్యను తల్లిదండ్రులు కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లాస్య మృతి చెందడంతో ఆవునూర్ పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. ఎప్పుడు నవ్వుతూ తమతో కలిసి చదువుకునే ఆమె మృతిచెందడంతో విద్యార్థులు కన్నీరుమున్నీరయ్యారు. విద్యార్థిని మృతిపట్ల ఉపాధ్యాయులు సంతాపం ప్రకటించారు.

వెల్లివిరిసిన జాతీయ భావం

- పట్టణంలో మిన్నంటిన సెప్టెంబర్ 17 వేడుకలు
- వాడవాడలా ఎగిరిన జాతీయ జెండాలు
- రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సంబరాలు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో జాతీయ భావం వెల్లివిరిసింది. జాతీయ పండుగలా పట్టణంలోని అన్ని వాడల్లో తిరంగా జెండాలు ఎగిరాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీలు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

ప్రజాపాలన దినోత్సవం

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాత బస్టాండులోని అమర వీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ తదితరులతో కలిసి నివాళి అర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎం.ఏ. ఖదీర్‌పాషా, జిల్లా గ్రంథాలయ సంస్థలో చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ జాతీయ జెండాలు ఎగురవేశారు.

పార్టీలు.. ప్రజాసంఘాలు

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను నిర్వహించారు. జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో పాతబస్టాండు వద్ద సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జాతీయజెండా ఆవిష్కరించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆడెపు రవీందర్, శీలం రాజు, మ్యాన రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరుల స్తూపానికి నివాళి అర్పించారు. వివిధ వార్డుల్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టగా పట్టణ ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం

జిల్లా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో సెప్టెంబర్ 17 సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు కుంభాల మల్లారెడ్డి, ఎండీ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్/సిరిసిల్ల అర్బన్/వేములవాడ/గంభీరావుపేట/బోయినపల్లి/కోనరావుపేట/ఇల్లంతకుంట/ఎల్లారెడిపేట: ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వేములవాడ బీజేపీ నాయకులు రాజన్నకు కోడె మొక్కు చెల్లించుకున్నారు. జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ రాపెల్లి శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి రక్తదానం చేశారు. నాయకులు, తదితరులు పాల్గొన్నారు. గంభీరావుపేట మండలకేంద్రంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు కృష్ణప్రసాద్, మల్లేశ్‌యాదవ్, ఎలేందర్, తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్ల పట్టణ పరిధి చిన్నబోనాలలో బీజేపీ మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద కేక్ కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బోయినపల్లి మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పీహెచ్‌సీలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు రక్తదానం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్, నాయకులు గుడి రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కోనరావుపేట బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం, నాయకులు బైరగోని సురేశ్, తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు మొక్కలు నాటారు. జిల్లా పార్టీ కార్యాలయంలో మండల నాయకులు రక్తదానం చేశారు. బాకూర్‌పల్లి తండాలో నాయకులు మొక్కలు నాటారు. ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు అజ్మీరా రమేశ్, అజ్మీరా గణేశ్, గుగులోత్ జవహర్, మురళి, తేజానాయక్, దినేష్ తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వృద్ధులు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు అడిచర్ల రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్, ముత్తక్క,దొఠ్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


సిరిసిల్ల టౌన్ : బీజేపీ కార్యాలయంలో రక్తదానం చేస్తున్న రెడ్డబోయిన గోపి, నాయకులు

విశ్వకర్మ జయంతి వేడుకలు


విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్, ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి


గంభీరావుపేటలో పూజలు చేస్తున్న విశ్వకర్మలు

వేములవాడ: పట్టణంలోని భగవంతరావునగర్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం పాల్గొన్నారు. అనంతరం విశ్వకర్మ సొసైటీకి రూ.6 లక్షల నిధులు మంజూరు పత్రాలు సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మకు ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారి చిత్రపటానికి అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు హరీశ్, సంఘం బాధ్యులు తిరుపతి, సద్గుణచారి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేటలో మనుమయ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలకేంద్రంలో మండల విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు ఉదారి నర్సింహాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఉదారి నర్సింహాచారి, పాలోజు జగదీశ్వరచారి, రాజూరి కిరణ్, అక్కెపెల్లి శంకరయ్య, తుమ్మనపెల్లి కిరణ్, రజనీకాంత్, కనపర్తి హన్మాండ్లు, మొగులోజి అంజనేయులు, సదానందం, తదితరులు ఉన్నారు.

సభకు తరలిన నాయకులు



వేములవాడఅర్బన్: హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన భారీ బహిరంగ సభకు వేములవాడ నుంచి సీపీఐ నాయకులు బుధవారం తరలివెళ్లారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు, అనసూర్య, క్రాంతి, శాంతకుమారి, కొమురయ్య, రాజేశం, మల్లేశం, చంద్రయ్య తదితరులున్నారు.

అక్టోబర్ 2 వరకు వైద్యశిబిరం

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి పల్లె దవాఖానాలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. అక్టోబర్ 2వరకు వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వైద్యుడు కట్ట రమేశ్ తెలిపారు. వైద్య శిబిరంలో మహిళలకు వివిధ పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఏఎన్ఎం కవిత, ఆశాలు భారతి, సరిత లక్ష్మి, తదితర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం



వీర్నపల్లి: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అయితే రాత్రి వరకు కూడా జాతీయజెండాను అవనతం చేయకుండా అలాగే ఉంచారు.

విత్తన ఉత్పత్తి పరిశీలన

తంగళ్లపల్లి: మండలంలోని విత్తన ఉత్పత్తి క్షేత్రాలను వ్యవసాయశాస్త్రవేత్తల బృందం బుధవారం పరిశీలించింది. వ్యవసాయాధికారి సంజీవ్ మాట్లాడుతూ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోగ్రామానికి ముగ్గురు రైతులకు విత్తన ఉత్పత్తి కోసం విత్తనాలు అందజేసినట్లు తెలిపారు.